# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 13 మార్చి , 2026 | పేజీలు :08

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అంగన్వాడీ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం శుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలను రిటైర్ చేసి రెండు సంవత్సరాలు గడిచిపోయినా రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందించకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఖాళీ ఐన ఆయాలు, టీచర్ లను భర్తీ చేయకపోవడం బాధాకరం అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం టీచర్ కు ఆయాకు 18 వేల వేతనం చెల్లించాలని అంగన్వాడీలకు దగ్గరలోని సెంటర్ కు ట్రాన్సఫర్ చేసుకొనే వెసులుబాటు కల్పించాలని కోరారు. టీచర్లకు, ఆయాలకు అర్హతను బట్టి ప్రమోషన్ ఇవ్వాలని, బోన్ టెస్ట్ ద్వారా అర్హత వున్న వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. టీచర్ కు లక్ష, ఆయాకు 50 వేలు వెంటనే ఇవ్వాలని, ఆయాలు లేని సెంటర్ లలో వెంటనే ఆయాలని ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వావిలాల శంకర్, నర్సయ్య పాల్గొన్నారు.

## నిర్మల్ పోలీసింగ్‌లో 'నారీ శక్తి' చాటిన మహిళా పోలీసులు




### తనిఖీలతో నిబంధనల ఉల్లంఘునులపై కఠిన చర్యలు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ జిల్లా ఎస్పిడా.జి.జానకి షర్మిల,సారథ్యంలో ప్రతీ బుధవారం నిర్వహిస్తున్న ''నారి శక్తి'' కార్యక్రమం జిల్లాలో మహిళా పోలీసింగ్ వ్యవస్థకు కొత్త రూపునిస్తోంది.ఈ వారం కూడా జిల్లా వ్యాప్తంగా మహిళా పోలీస్ సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని,శాంతిభద్రతల పరిరక్షణలో తమదైన ముద్ర వేశారు.

**ప్రాణదాతలుగా నారి శక్తి బృందం..**

బాసర గోదావరి నది వద్ద విధులు నిర్వహిస్తున్న నారి శక్తి బృందం సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడింది.ఆత్మహత్యాయత్నం చేసేందుకు నది వద్దకు వచ్చిన ఒక మహిళను గుర్తించిన మహిళా పోలీసులు,ఆమెను అడ్డుకొని సురక్షితంగా రక్షించారు.అనంతరం ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి సురక్షితంగా కుమారునికి అప్పగించి మానవత్వాన్ని చాటుకున్నారు.

**డయల్ 100కు సత్వర స్పందన..**

పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మహిళా పోలీసులు కుస్లీ,గడ్ చందా తదితర గ్రామాల నుండి వచ్చిన డయల్ 100 కాల్స్ కు తక్షణమే స్పందించారు.ఘటనా స్థలాలకు చేరుకొని బాధితుల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో నారి శక్తి బృందాలు ముందంజలో ఉన్నాయని ఎస్పీ ఈ సందర్భంగా కొనియాడారు.

**అవగాహన కార్యక్రమాలు,తనిఖీలు..**

కేవలం నేరాల నియంత్రణకే పరిమితం కాకుండా,సామాజిక బాధ్యతగా నారి శక్తి బృందాలు పలు పాఠశాలలను సందర్శించాయి.విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు,మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు హెల్మెట్ ధరించడం,రోడ్డు భద్రతా నియమాలను పాటించడంపై అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించిన మహిళా పోలీసులు,మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై(డ్రంక్ అండ్ డ్రైవ్) కఠిన చర్యలు తీసుకున్నారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవనిన ఎస్పీ హెచ్చరించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది ఈ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు.

## నేరాల నివారణతో త్వరితగతిన చేధించాలి

జిల్లా ఎస్పిఅశోక్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల :** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ గారు, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.సివిల్,భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలపై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు.సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే నేషనల్ లోక్ అదాలత్ (మార్చి 28, 2026) స ందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. తెంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న *"ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు. ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు,పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు.అదే స్ఫూర్తితో రానున్న రంజాన్,శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భ ద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎక్కడా శాంతిభద్రత ల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో ప నిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ,రఘుచందర్,రాములు,ఇన్స్పెక్టర్లుఎస్.ఐలుపాల్గొన్నారు.

## అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్రే కీలకం



వివరాలు మెయిన్‌లో...

# కార్పొరేషన్ పరిధిలోని యుజిడిల నిర్మాణంపై పూర్తిస్థాయి విచారణ జరపాలి

## సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సంబంధించి ఏడు ప్యాకేజీలుగా టెండర్లకు పిలవడం జరిగిందనీ, అందులో జరిగిన అవినీతిపై విచారణ జరిపి విచారణ జరిగేంతవరకు అట్టి బిల్లులు చెల్లించకుండా చర్యలు తీసుకోవాలని అవినీతికి కారణ మైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 41 వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం నగరపాలక సంస్థ లో ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కి సంబంధించిన 13 కోట్ల 70 లక్షల రూపాయలకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల నిమిత్తం ఏడు ప్యాకేజీలుగా టెండర్ల పిలవడం జరిగిందని కానీ రామగుండం కార్పొరేషన్ లో గల కాంట్రాక్టర్లు సిండికేట్ గా మారి 0.5 టు 1.5% లెస్ పర్సంటేజ్ తో ఆ పనులను దక్కించుకోవడం వెనుక అధికారులు కాంట్రాక్టర్ల భారీ అవినీతికి పాల్పడ్డట్టుగా స్పష్టంగా కనిపిస్తుందని వారు ఆరోపించారు. అంతేకా కుండా ఇట్టి టెండర్ పనులు ఆర్సిసి పైపులు వినియోగించడంతోపాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నాణ్యతతో నిర్మించడం చాంబర్లను నాణ్యతతో కట్టాలని వర్క్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ అట్టి టెండర్స్ పొందిన కాంట్రాక్టర్లు నాసిరకం పనులు నిర్వహించారని ఆర్సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులను వాడి నాణ్యత ప్రమాణాలను పాటించకుండా యూజీడీలు నిర్మించారని సూర్య ఆరోపించారు.వాస్తవంగా సి.డి.ఎం.ఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ఫర్ డ్యూటీ ఫండ్స్ కార్మికుల జీతభత్యాలకు గాని మున్సిపల్ ఎమర్జెన్సీ వ్యవహారాలకు గాని వాడాల్సి ఉన్నప్పటికీ కమిషన్లకు ఆశపడి ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు కార్పొరేషన్ లో గల ట్రాక్టర్లు కుమ్మక్కై ఆ యొక్క డబ్బును అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఏడు ప్యాకేజీలుగా కేటాయించే విధంగా చేసుకొని అతి తక్కువ లెస్ పర్సెంటేజ్ తో ఈ పనులు దక్కించుకోవడం జరిగిందని అన్నారు.అలా దక్కించుకోవడం వల్ల ఇటు కార్పొరేషన్ కు అటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.కమిషనర్ ఇట్టి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి క్వాలిటీ కంట్రోల్ విభాగంతో నాణ్యత ప్రమాణాలు చెక్ చేయడంతో పాటు ఈ అవినీతిలో భాగస్వామ్యమైన అధికారుల పైన కాంట్రాక్టర్ల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ విచారణ పూర్తయినంతవరకు ఇట్టి బిల్లులను చెల్లించకుండా ఉండాలని సూర్య డిమాండ్ చేశారు.ఒకవేళ అధికారులు అట్టి బిల్లులు చెల్లిస్తే రేపు శాఖాపరమైన న్యాయపరమైన చర్యలకు బలికాక తప్పదని సూర్య హెచ్చరించారు.

# ఇంటర్ మొదటి సంవత్సర పదకొండవ రోజు పరీక్ష ప్రశాంతం

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు పదకొండవ రోజు గురువారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.పద కొండవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ భాష పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (4999) మంది హాజరు కావాల్సి ఉండగా, (4845)మంది హాజరు కాగా,(154) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆసుపత్రిలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక పనులు

ప్రజాపక్షం/పెద్దపలి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రామగుండం జనగామ 6వ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామణి రమేష్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులను చేపట్టారు. మార్చి 06 నుండి జూన్ 24 వరకు కొనసాగే ఈ ప్రత్యేక ప్రణాళికలో భాగంగా, ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పిచ్చి మొక్కల తొలగింపు మరియు పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించారు.ఈ కార్యక్రమ లో iడివిజన్ ఆఫీసర్ సంతోష్, బిల్ కలెక్టర్ రవి,ANM రమాదేవి,గ్రామ పెద్దలు బొడ్డు మహేందర్, RK నేత, జనగామ సంతోష్, మేకల రాంచందర్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ పాటించాలి

ప్రజాపక్షం/గంగాధర:విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ పాటిస్తూ ఏకాగ్రతతో చదివితే ఉన్నతస్థాయికి ఎదుగుతారని, తద్వారా సమాజంలో మంచిపేరు, గౌరవం లభిస్తుందని ఎంపిడిఓ దమ్మని రాము అన్నారు. గంగాధర మండలంలోని జడ్పిహెచ్ఎస్ బూరుగుపల్లిలో పాఠశాలలో 10వ తరగతి విధ్యార్థులకు వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కళ్యాణ్ 10వ తరగతి విధ్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ విరాళంగా అందజేశారు. పదవ తరగతిలో మొదటి ర్యాంకు వచ్చిన వారికి రూ.5 వేలు ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్, కొండయ్యపల్లి సర్పంచ్ వినయ్ సాగర్, ఉపసర్పంచ్ తిరుపతి, ఎపిపిసి చైర్పర్సన్ మాధవి, గ్రామ కార్యదర్శి, వార్డు మెంబర్లు, ప్రధానోపాధ్యాయుడు డా.ఎలిగేటి మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విధ్యార్థులు పాల్గొన్నారు. విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

# జాతీయ ఆర్చరీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాపక్షం/కొత్తపల్లి:కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సిబిఎస్ఇకు చెందిన 6వ తరగతి విద్యార్థిని ఎన్ విన్మయి విలువిద్యలో తన విజయ యాత్రను కొనసాగిస్తోంది. ఇటీవల తెల్లాపూర్లోని ఏకలవ్య ఆర్చరీ అకాడమీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో విన్మయి అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీల కు ఎంపికైంది. అండర్ 10 విభాగంలో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులతో తలపడి న విన్మయి, తన అమోఘమైన లక్ష్య చేధన తో అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయంతో ఆర్చరీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి విన్మయిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి, ఇప్పుడు జాతీయ స్థాయికి ఎంపికవ్వడం విన్మయి పట్టుదలకు నిదర్శనమన్నారు. జాతీయ స్థాయిలో పతకం సాధించి జిల్లా, రాష్ట్రానికి, పాఠశాలకు కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.



# 14న అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి

## సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్:తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సభ కార్యక్రమం ఈ నెల 14న కరీంనగర్ లోని కూరగాయల మార్కెట్ వద్ద గల అనభేరి విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన అనభేరి ప్రభాకర్ రావు భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతో సిపిఐ లో చేరాడని, సిపిఐ కరీంనగర్ జిల్లా మొట్టమొదటి కార్యదర్శిగా పనిచేశారని,ఆనాడు నిజాం నవాబ్ పరిపాలనకు వ్యతిరేకంగా రజాకార్ల ఆగడాలను ఎదిరించడానికి ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీల పిలుపుమేరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి దళ కమాండర్ గా పనిచేశారని, 1947 మార్చి 14న మహమ్మదాపూర్ గుట్టల్లో నిజాం రజాకార్ పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వీరుడు ప్రభాకర్ రావు అని అలాంటి గొప్ప నాయకుని వర్ధంతి కార్యక్రమం 77 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ జరుపుతుందని ఈ నెల 14న కూడా 78వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సురేందర్ రెడ్డి తెలిపారు.

ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసన సభాపక్ష నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని, వర్ధంతి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యుదయ వాదులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సురేందర్ రెడ్డి కోరారు.

# కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు: మెడికవర్ వైద్యుల వెల్లడి

ప్రజాపక్షం/కరీంనగర్టౌన్:కిడ్నీ సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉందని మెడికవర్ నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, యూరాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ అన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా వైద్యులు మాట్లాడుతూ శరీరానికి తగినంత నీరు తీసుకోకపోవడం వల్ల కిడ్నీలో రాళ్లు తయారవుతాయని, స్టోన్ చిన్న సైజులో ఉంటే ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల స్టోన్ పడిపోయే అవకాశం ఉందన్నారు. కిడ్నీలో రాళ్లు తయారై రెండు మూడు వారాలకంటే ఎక్కువ సమయం ఉండడం, నొప్పిని తట్టుకునేందుకు పెయిన్ కిల్లర్స్ వాడడం, బిపి, షుగర్ కంట్రోల్లో లేకపోవడం, వంశపారంపర్యం వంటి కారణాలతో కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా సర్జరీతో స్టోన్ తొలగించుకోవాలన్నారు. కిడ్నీ అంటే ఓన్లీ యూరిన్ పాస్ చేసేది మాత్రమే అనుకోవడం పొరపాటు అని, కిడ్నీ బిపి కంట్రోల్ చేసేందుకు, రక్తం తయారు చేసేందుకు సహకరిస్తుందన్నారు. చాలా మంది కిడ్నీ డ్యామేజ్ స్టేజీలో వైద్యం కోసం వస్తున్నారని, అలాంటి వారిలో 50 శాతం మందికి డయాలసిస్ అవసరమవుతుందన్నారు. 10 సంవత్సరాల వరకు కిడ్నీని కాపాడవచ్చన్నారు. కిడ్నీ పూర్తిగా చెడిపోతే ట్రాన్స్ప్లాంటేషన్ ఒక్కటే మార్గమన్నారు. ట్రాన్స్ప్లాంటేషన్తో 2025 సంవత్సరాల వరకు ఇబ్బంది ఉండదన్నారు. కార్యక్రమంలో క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ పల్లవి, సూపరిండెంట్ డాక్టర్ ప్రియాంక, ఆపరేషన్స్ మేనేజర్ సాయిచరణ్, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, హరీష్, మనోజ్ తదితరులున్నారు.

# నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి నరేష్ గౌడ్ నూతన కమిటీని ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా రవి కలెక్టరేట్ డిసిఒ, జిల్లా అధ్యక్షులుగా ఒల్లె శ్రీనివాస్ యాదవ్ (స్కూల్ అసిస్టెంట్),జిల్లా ప్రధాన కార్యదర్శిగా మెండె సంపత్ (హెచ్ డబ్ల్యూఓ), జిల్లా కోశాధికారిగా ప్రేమ్, పిఎఓ జిల్లా ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాస్, సాయి చరణ్ ల్యాండ్స్ సర్వే జాయింట్ సెక్రటరీగా సాయి చరణ్,రఘుపతి,ఇరిగేషన్ మహిళ ఉపాధ్యక్షురాలుగా కె.వనజ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఒల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా పెద్దపల్లి జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరినీ ఏకం చేస్తూ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లాలో పాతపెన్షన్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఉద్యోగులు,ఉపాధ్యాయులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత మాదకద్రవ్యాల అలవాట్లకు దూరంగా ఉండాలి



ప్రజాపక్షం/పెద్దపల్లి: యువత మాదకద్రవ్యాల అలవాట్లకు దూరంగా ఉండాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు.గురువారం రోజున పెద్దపల్లి జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రహరీ క్లబ్స్ తరపున మాదకద్రవ్యాల దుర్వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో డ్రగ్స్ మరియు గంజాయి లాంటి మాదకద్రవ్యాల వ్యాప్తిని ఎలా అరికట్టాలి వాటి నుండి ఎలా రక్షించుకోవాలి స్కూళ్లలో పిల్లల యొక్క , టీచర్ల యొక్క బాధ్యతలను వివరించారు.కార్యక్రమంలో పిల్లలకు వీడియోల ద్వారా గంజాయి యొక్క ప్రభావం ఎలా ఉంటుందో వివరించారు.అనంతరం విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయుల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమానికి 20 పాఠశాలలకు చెందిన విద్యార్థులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా జి కవిత, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎం రాజ్ కుమార్ ఆంటీ నార్కోటిక్ డ్రగ్ సిఐ , ఈగల్ టీం పోలీస్,పి సురేందర్ కుమార్ ఎంఈఓ,హరి ప్రసాద్ ఎంఈఓ ముత్తారం ,సిహెచ్ అగయ్య,వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యశోదలో 8 ఏళ్ల బాలుడికి అరుదైన దవడ చికిత్స విజయవంతం

ప్రజాపక్షం/కరీంనగర్టౌన్:హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ వైద్యులు 8 ఏళ్ల బాలుడికి అరుదైన దవడ క్యాన్సర్కు విజయవంతంగా చికిత్స అందించారు. మొదట్లో ఇది ప్రాణాపాయం లేని కణితిగా కనిపించినప్పటికీ పరీక్షల్లో అది క్యాన్సర్గా తేలిందని యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ అంకాలజిస్ట్ డాక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. కరీంనగర్లోని యశోద మెడికల్ సెంటర్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లల్లో దవడ కణితులు చాలా అరుదుగా కనిపిస్తాయని, చిన్న బయాప్సీలు చేసినప్పుడు అవి కొన్నిసార్లు క్యాన్సర్ లేని సాధారణ గడ్డలుగా కనిపించి తప్పుదారి పట్టించవచ్చని తెలిపారు. ఈ కేసులో ప్రాథమిక బయాప్సీ నివేదిక అది క్యాన్సర్ లేని గడ్డగా సూచించినప్పటికీ తుది శస్త్రచికిత్స తర్వాత సేకరించి నమూనాను పరీక్షించగా అది రాబ్డోమయోసార్కోమా అనే అరుదైన క్యాన్సర్గా తేలిందని తెలిపారు. పిల్లల్లో దవడ కణితులతో వ్యవహరించేటప్పుడు సమగ్రమైన మూల్యాంకనం, అధునాతన ఇమేజింగ్, పూర్తి హిస్టోపాథలాజికల్ పరీక్షలు ఎంత ముఖ్యమో ఇది తెలియజేస్తోందని పేర్కొన్నారు. ముందస్తు శస్త్ర చికిత్స, మల్టీడిసిప్లినరీ కేర్ చికిత్సలు క్యాన్సర్ల నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అరుదైన కణితిని డాక్టర్ కె.శ్రీకాంత్ నేతృత్వంలోని బృందం బాధితుడికి శస్త్రచికిత్స చేసి దవడను పునర్నిర్మించినట్లు పేర్కొన్నారు. 9 ఏళ్ల నుంచి 14 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలకు, 18 ఏళ్ల వరకు కౌమారదశలో ఉన్న పిల్లలకు, 25 ఏళ్ల వరకు ఉన్న పెద్దలకు, 45 ఏళ్ల వరకు ఉన్న కొంతమంది పెద్దలకు హెచ్పివి వ్యాక్సినేషన్ వేయించాల్సిన అవసరం ఉందని డా.శ్రీకాంత్ చెప్పారు. క్యాన్సర్ వ్యాప్తిని అరికట్టడానికి అబ్బాయిలు, పురుషులు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి వ్యాధికైనా ఖచ్చితత్వంతో కూడిన శస్త్రచికిత్సలు చేయడానికి హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు.

# ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

ప్రజాపక్షం/రాయికల్ : రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింత కుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది.ప్రజలకు,రాజకీయ నాయకులకు,ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయని అన్నారు.ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య,కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య,కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్,గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్,ఉప అధ్యక్షులు యచామనేని కిరణ్ బాబు, సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్,మాజీ అధ్యక్షులు వాసరి రవి,వాసం లింబాద్రి గంగాధరి సురేష్,సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్,గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్,పాల్గొన్నారు.

# క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినీలు




ప్రజాపక్షం/రాయికల్ : కేంద్ర యువజన ,క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు.అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు.ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము,జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. కాగా జిల్లా స్థాయి లో రాణించి పాఠశాల,గ్రామ కీర్తిని చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధులు,యువజన క్రీడాకారులు అభినందించారు.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన సహించేది లేదు

## ఇఫ్తార్ విందు ఫ్లెక్సీలో ఏఎంసి చైర్మన్ ఫోటో లేకపోవడంపై ఆగ్రహం

ప్రజాపక్షం /మెట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే సహించబోమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి ఫోటో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ఇలాంటి లోపాలు జరగడం అధికారుల నిర్లక్ష్యమా లేదా ప్రజా ప్రతినిధుల ఆదేశాల ఫలితమా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చిన్నచూపు చూస్తే సహించబోమని హెచ్చరించారు.భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ప్రభుత్వ కార్యదర్శి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ఫిషర్‌మెన్ జనరల్ సెక్రటరీ రుత్త నారాయణ,కల్లెడ గంగాధర్,చిట్టాపూర్ మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్కానింగ్ సెంటర్ల ప్రారంభం

## హెచ్‌పివివ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



ప్రజాపక్షం/మెట్‌పల్లి : మెట్‌పల్లి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెచ్‌పివివ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సెంటర్ల ద్వారా మహిళలు మరియు ఇతర రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు.అలాగే హెచ్‌పివి(హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని ఎమ్మెల్యే వివరించారు.ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు.ముఖ్యంగా యువతులు మరియు మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పిఎంఎస్‌వైఎం అవగాహన సదస్సు

ప్రజాపక్షం/కోరుట:కోరుట్ల నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికులకు మెట్ పల్లి లేబర్ ఆఫీసర్ ( సహాయ కార్మిక అధికారి ) కృష్ణ సాగర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో నిర్మాణ కార్మికులకు బిఒసికార్డు , పిఎంఎస్‌వైఎం ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్ సంక్షేమ స్కీమ్స్ గురించి వివరించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి ఏఎల్ఓ నిర్మాణ సైట్ ని సందర్శించి కార్మికులకు స్కీములపై అవగాహన కల్పించారు.కార్మికులకు వాటి ప్రయోజనాల గురించి వివరించి ప్రతి ఒక్క నిర్మాణ కార్మికుడు బిఒసి కార్డు కలిగి ఉండాలని అన్నారు.బిఒసికార్డు కొరకు,అర్హత : 1860 ఏళ్ల మధ్య వయస్సు, గత 12 నెలల్లో కనీసం 90 రోజులు నిర్మాణ పనులలో పనిచేసి ఉండాలి.ప్రయోజనాలు : ప్రమాద బీమా,ఆరోగ్య సహాయం, పిల్లల విద్యకు స్కాలర్ షిప్‌లు, వివాహం/ప్రసూతి సహాయం.దరఖాస్తు చేసుకొనే విధానం: మీ రాష్ట్ర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు వెబ్ సైట్ ద్వారా లేదా కార్మిక కార్యాలయంలో సమర్పించాలి.పిఎంఎస్‌వైఎం (ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్ ధన్ యోజన):అర్హత : 1840 ఏళ్ల మధ్య వయస్సు, అసంఘటిత రంగ కార్మికులు, నెలవారీ ఆదాయం 15,000 లోపు ఉండాలి.ప్రయోజనాలు: 60 ఏళ్ల తర్వాత నెలకు 3,000 కనీస పెన్షన్.చందా: వయస్సును బట్టి నెలకు 55 నుండి 200 వరకు, కేంద్ర ప్రభుత్వం కూడా అంతే మొత్తాన్ని జమ చేస్తుంది.దరఖాస్తు : ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్‌తో సమీప కామన్ సర్వీస్ సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అనంతరం CSC సెంటర్ ని సందర్శించి PMSYM గురించి అవగాహన కల్పించి వాటి లాభాలు అసంఘటిత కార్మికులకు తెలియజేసి ఆన్లైన్ చేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు సమీర్,కాంగ్రెస్ నాయకులు చెన్న శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం

పజాపక్షం/కోరుట్ల : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలో ఉన్న శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్ పట్టణంలోని పారిశుద్ధ్య పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చాలని, చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ చెత్త వేరు చేసే ప్రక్రియ, చెత్త నిర్వహణ విధానం, పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా పాలన – ప్రగతి కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ , డిప్యూటీ తహసీల్దార్ ఫరూక్,గడ్డమిది పవన్, పుప్పాల ప్రభాకర్,మున్సిపల్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పారమితలో ప్రాజెక్టు బెస్ట్ లెర్నింగ్ ఎగ్జిబిషన్

ప్రజాపక్షం/కొత్తపల్లి:కరీంనగర్‌లోని పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో గురువారం విద్యార్థులు వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి పలువురి ప్రశంసలను అందుకున్నారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పారమిత విద్యాసంస్థలు నిర్మాణాత్మక, వ్యవస్థీకృత, వినూత్న కార్యక్రమాల అమలుకు ప్రసిద్ది చెందిందని పేర్కొన్నారు. పిబిఎల్‌లో ఒక సంవత్సరం పొడవునా విద్యార్థులు ప్రాజెక్టును ఎంచుకుని సేకరణ, విచారణ, సర్వే పద్ధతులలో విషయాన్ని అన్వేషిస్తారని తెలిపారు. ప్రాజెక్టు బేస్డ్ లెర్నింగ్ అనేది ఎల్లప్పుడూ విద్యార్థుల్లో సృజనాత్మకత అంశాలను పెంపొందించి ప్రతిభను వెలికి తీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రతిభను తీసుకురావడానికి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు తెలిపారు. 400 మంది విద్యార్థులతో అన్ని పారమిత శాఖల నుంచి మొత్తం 80 గ్రూపులు పాల్గొన్నాయి. ఈ ప్రదర్శనకు తాహెర్ హుస్సేన్, టి.మహేష్, కె.సుధాకర్, ఎ.సోమనర్సయ్య, బి.అశోక్, బి.రాజు, యస్ఆర్ఆర్ కళాశాల అధ్యాపక బృందం ప్రాజెక్టులను మూల్యాంకనం చేయడానికి విచ్చేశారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వియయం ప్రసాద్, హనుమంతరావు, బాలాజీ, శ్రీకర్, పిబిఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

ప్రజాపక్షం/ మెట్‌పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా 1వ వార్డులోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు. చెత్తాచెదారాన్ని శుభ్రపరిచి తొలగించారు. ఆటో ద్వారా తరలించారు. అలాగే 11వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పరిశీలించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు ధోనికెల శిరీష నవీన్, నునుగొండ నరేష్, పందిరి రమేష్, రెబ్బస్ మహేష్, మాసుల ప్రవీణ్, ఖాజా అజీమ్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, నిజాం,తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఆదాయం రూ.1.10 కోట్లు

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవములు గత నెల 27 నుండి మార్చి 11 వరకు అంగరంగ వైభవంగా జరిగాయి.ధర్మపురి దేవస్థానం ఆధ్వర్యంలో 13 రోజులపాటు నిర్వహించిన ఈ ఉత్సవాల ద్వారా ఒక కోటి 10 లక్షల 52 వేల 260 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. వీటిలో వివిధ టిక్కెట్ల ద్వారా రూ.23,10,485 రాగా ప్రసాదముల విక్రయం ద్వారా రూ.29,28,740,అన్నదానం విరాళాలుగా రూ.6,92,287,హుండీ లెక్కింపు ద్వారా రూ.51,20,748 రాగా మొత్తం రూ.1,10,52,260 బ్రహ్మోత్సవాల ద్వారా దేవస్థానానికి ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్రీనివాస్ వివరించారు.అదేవిధంగా గత సంవత్సరం బ్రహ్మోత్సవాలలో రూ.96,26,635 ఆదాయం రాగా ఈ ఏడాది 14,25,625 అదనంగా ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు.

# నేడు తాటి పెల్లి ఉప కేంద్రం పరిధిలో విద్యుత్ అంతరాయం

ప్రజా పక్షం/మల్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి 33/ 11 కేవి సబ్ స్టేషన్ లో ఆటోమేషన్ పనులు జరుగుతున్నందున శుక్రవారం విద్యుత్ సరఫరా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్కో ఏఈ దయానంద్ తెలిపారు.దీని వలన తాటిపల్లి ఉప కేంద్రం పరిధిలో తాటిపల్లి , లంబాడిపెల్లి గ్రామ వ్యవసాయబావులకు ,గృహ వినియోగదారులకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వివరించారు కావున వినియోగదారులు ,రైతులు సహకరించాలని ఏఈ కోరారు.

## ఉపాధి హామీ కూలీల కోసం చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండల పరిధిలోని రాంబద్రునిపల్లి గ్రామంలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా ఉపాధి హామీ కూలీల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ కాశవేని కుమార్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు దాహంతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ కేంద్రం ద్వారా కూలీలకు నిరంతరం చల్లని తాగునీరు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కూలీలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎద్దు కృష్ణ, పంచాయతీ కార్యదర్శి హేమంత్, ఫీల్డ్ అసిస్టెంట్ అనూష,ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు పంపిణీ

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల నామాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం గురువారం గ్రామ సర్పంచ్ శ్రీమతి చిర్ర రజిత రమణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల పశువులకు సోకే గాలికుంటు వ్యాధిని అరికట్టేందుకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందజేస్తుందని తెలిపారు.పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి, వ్యాధుల బారి నుండి కాపాడుకోవాలని కోరారు. పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులకు ఆర్థికాభివృద్ధి కలుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణు,పశువైద్యులు కిరణ్ కుమార్ సిబ్బంది సయ్యద్ మతిన్,వినీత్ కుమార్,సూపర్వైజర్ నర్సయ్య గోపాలమిత్రలు జానీ పాషా, తిరుపతి,శంకరయ్య,వంశీ,స్థానిక పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపులవద్ద కుంభాకార అద్దం ఏర్పాటు

**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల .గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు వచ్చారు. ఇందుకోసం గురువారం ఆయన ఒక కుంభాకార అద్దాన్ని గ్రామ సర్పంచ్ కు అందజేశారు. గ్రామ ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చొరవకు గ్రామస్థులు ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ దిశగా ఒక మంచి ఆలోచనతో ముందడుగు వేసి గ్రామ ప్రజలకు కొక్కు రంజిత్ ఆదర్శంగా నిలిచారన్నారు.కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని,పాలికార్బోనేట్ లేదా యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు, రోడ్డు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయబడతాయన్నారు.ఇవి సుమారు 160 డిగ్రీల వరకు వైడ్ యాంగిల్ వ్యూ అందిస్తూ డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు లేదా ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయన్నారు. దీంతో ప్రమాదకరమైన మలుపుల వద్ద ఢీకొనే ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ మంచి ఆలోచనకు గ్రామస్థులు కొక్కు రంజిత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతను పెంపొందించడమే కాకుండా, యువతలో సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.సర్పంచ్ నీరటి శ్రీనివాస్,మర్రిపెల్లి శ్రీనివాస్,బోగ రాజు, రొట్టె శ్రీధర్,నల్లపు అంజయ్య,సోమ అంజిరెడ్డి, కంటే నాగభూషన్,రవి,భూయయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంపును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం రోజున పెద్దపెల్లి పట్టణంలోని 9వ వార్డులో జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,9వ వార్డు కౌన్సిలర్ నదీమ్ తో కలిసి హెల్త్ క్యాంపును ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ 9వ వార్డులో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపు ఏర్పాటు చెయ్యడం సంతోషం అని 9వ వార్డ్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలాగే పెద్దపల్లి పట్టణంలోనీ ప్రభుత్వ హాస్పిటలో జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో కార్పొరేట్ హాస్పిటల్ దీటుగా అన్ని రకాల వైద్య పరీక్షలు, ఆపరేషన్లు , అధిక సంఖ్యలో ప్రసవాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.అనంతరం చైర్మన్ మరియు కౌన్సిలర్లను జిల్లా వైద్య శాఖ అధికారి ప్రమోద్ కుమార్ శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూముల లత సుభాష్, నల్లాల పద్మ సురేష్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కళాశాలలో జనరేటివ్ ఏఐ అనే అంశంపై వర్క్ షాప్

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు జనరేటివ్ ఏఐ అను అంశంపై 15 రోజులపాటు వర్క్ షాప్ ను నిర్వహించారు.ఇందులో భాగంగా రిసోర్స్ పర్సన్ ధనుష్ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ఈ యొక్క శిక్షణ తరగతులు 15 రోజుల పాటు నిర్వహించామని మరియు విద్యార్థులు అందరూ సర్టిఫికేషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించారని అభినందించారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా లేబరేటరీ సౌకర్యాలు కల్పించబడుతున్నాయని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఏ. నవత మాట్లాడుతూ ఇటువంటి సుదీర్ఘ వర్క్ షాప్ నిర్వహణ వల్ల విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను అధిక శాతంలో మెరుగుపరుచుకుంటారని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కళాశాలలో 100% ప్లేస్మెంట్ లక్ష్యంగా అత్యుత్తమ ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఇందులో భాగంగా వర్క్ షాప్ నిర్వహణకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కన్నం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి కామణి సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి మంత్రి హామీ నెల రోజుల్లో నిధుల మంజూరు



**ప్రజాపక్షం/పెగడపల్లి :** గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు నంచర్ల శ్రీ సీ తారామచంద్ర స్వామి ఆల య అభివృద్ధికి ప్రభు త్వం కట్టుబడి ఉందని గురు వారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. గ్రామంలో పర్యటించిన ఆయన, ముందుగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడిన మంత్రి,ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం కళ్యాణ మండపం,వంటశాల నిర్మాణానికి నెల రోజుల్లోనే నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు.అలాగే, ప్రయాణ సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు నంచర్ల బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధి ద్వారా ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక శోభ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి ప్రకటనపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ సర్పంచులు గోలి మహేందర్ రెడ్డి, కుంటాల అంజయ్య,వార్డు సభ్యులు మేక రాయమల్లు, తడగొండ శ్రీలత, సంకినపల్లి రాధ, పచ్చిమట్ల భాగ్య, అక్కెం గంగాధర్, సాయిళ్ళ రాకేష్,నాయకులు దీకొండ మహేందర్,బుర్ర తిరుపతి,రమేష్,అనిల్,లింగాల తిరుపతి,కుంటాల విష్ణు,కొత్తూరు విష్ణు, కుంటాల బాబు ఉన్నారు.

## జాతీయ అవార్డుకు అడుగు దూరంలో నర్సింహునిపేట

**ప్రజాపక్షం /పెగడపల్లి :** మండల పరిధిలోని నర్సింహునిపేట గ్రామం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుంది. దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్‌లో భాగంగా పేదరిక నిర్మూలన జీవనోపాధి పెంపు అనే అంశంపై ఈ గ్రామం జాతీయ స్థాయికి నామినేట్ అయ్యింది. ఈ సందర్భంగా గురువారం భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సెక్రటరీ తారాచందర్ నేతృత్వంలోని కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించింది.గ్రామంలో అమలవుతున్న అభివృద్ధి పనులు, ఉపాధి అవకాశాలు మరియు పేదరిక నిర్మూలనకు చేపట్టిన చర్యలను బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గ్రామ ప్రగతిపై కేంద్ర బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందంతో పాటు జిల్లా ప్రజా పరిషత్ సి.ఇ.ఓ బి. గౌతమ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, ఎంపీడీఓ శశి కుమార్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంధి రాజమణి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి. పద్మ, ఐకెపి ఎపిఎం రవి వర్మ, సిసిలు తిరుపతి, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు,స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సి బ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భయానికి గుడ్ బై చెప్పండి

### చక్కని ప్రణాళికతో పదవ తరగతి పరీక్షలు రాయండి

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి.దీంతో తల్లిదండ్రులకు,అటు విద్యార్థులకు భయం పట్టుకుంటుంది .అయితే ఈ భయానికి ముందుగా విద్యార్థులు దూరంగా ఉండాలని ,ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలి.ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని క్రమశిక్షణతో పరీక్షలు రాసి రావాలని మాత్రమే విద్యార్థులకు చెప్పాలని ,లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు మూడు గంటల పరీక్ష ఎలా రాయాలి భయం ఎలా తొలగిపోతుంది అనే అంశం పైన విజయీభవ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శిక్షణ సమన్వయకర్త శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ ...పరీక్షలు రాసే విద్యార్థుల మీద ఎక్కువ ఒత్తిడి పెట్టకూడదు విద్యార్థులు ఒత్తిడికి గురైతే దాని ప్రభావం వారి ఆరోగ్యం పైన కనిపిస్తుంది .కాబట్టి పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీలను ఒత్తిడికి దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రుల మీదనే ఉందని అన్నారు .అటు విద్యార్థులు సైతం తమకు తాము ధైర్యం చెప్పుకొని పరీక్షలు బాగా రాస్తామని నమ్మకంతో ప్రిపేర్ అవ్వాలి విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికి రోజు 10 నిమిషాలు ధ్యానం చేయడం మంచిదని తెలిపారు .కొందరు విద్యార్థులు రాత్రింబవళ్లు నిద్రపోకుండా చదువుతారు .గంటల తరబడి చదవడం ప్రణాళిక లేకపోవడం వంటివి తీరా పరీక్ష రాసే సమయంలో విద్యార్థుల జ్ఞాపకశక్తికి పరీక్ష పెడతాయి .సరైన విశ్రాంతి లేకపోతే చదివినవి కూడా మర్చిపోయే ప్రమాదం ఉంటుంది .కాబట్టి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి ఎంత చదివామన్నది ముఖ్యం కాదు ఎలా చదివామన్నదే ముఖ్యం అన్నారు.విద్యార్థులు ధ్యానం చేయడం వలన మనసును క్రమబద్ధీకరణం చేసి మానసిక నిశ్చలత ప్రశాంతత అనుభూతి చెందుతారు .మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగి మెరుగైన మంచి ఆరోగ్యాన్ని పొందుతారని ధ్యానం వలన అసంతృప్తి ఆందోళన భయం తొలగిపోయి నీలో ఆత్మవిశ్వాసం పెంపొంది నీ వ్యక్తిగత ప్రతిభ సామర్థ్యాలు వృద్ధి చెందుతాయని అన్నారు .పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు తీసుకోవలసిన చిట్కాలు గురించి వివరించారు. పరీక్షలు రాయడం ప్రారంభించే ముందు మీరు నెమ్మదిగా దీర్ఘ శ్వాస తీసుకుని వదిలిపెట్టండి ,మీకు నమ్మకం ఉన్న ప్రశ్నలతో జవాబులు రాయండి ,మీరు పరీక్ష రాసే వేగాన్ని స్థిరంగా ఉంచండి .తొందరపడకండి ఆగిపోకండి మీతో మీరు మనసులో మాట్లాడుకోండి నేను చాలా సమార్థ వంతున్ని నేను బాగా చదివాను బాగా పరీక్ష రాస్తాను అని ముందుకు సాగిపోండి అని విద్యార్థులకు సూచించారు .మంచి మార్కులు సాధించాలంటే ఆరోగ్యం చాలా ముఖ్యం కాబట్టి ఆరోగ్యానికి ఆరు సూత్రాలు అవసరం .నీరు :ఇది మీ శరీరానికి, మెదడుకు చురుకుదనం రోజుకు కనీసం 8 నుండి పది గ్లాసుల మీరు త్రాగడం వలన ,ఏకాగ్రత జీర్ణ క్రియ శక్తి మెరుగవుతాయి.నిద్ర : మంచి నిద్ర మీ మెదడుకు బ్యాటరీల పని చేస్తుంది రోజుకు 6 నుండి 8 నుండి 8 గంటలు నిద్రపోవడం వలన మీరు చదివింది గుర్తుండడం మీలో ఒత్తిడి తగ్గడం వలన మేధస్సు చురుగ్గా పనిచేస్తుంది .సమతుల ఆహారం : పరీక్షల సమయంలో చాలామంది విద్యార్థులు సరైన ఆహారం తీసుకోరు .కొంతమంది అసలు ఆహారమే తీసుకోరు ఇది ప్రమాదకరం .తల్లిదండ్రులు విద్యార్థుల ఆహారం విషయంలో ఎక్కువ శ్రద్ధ చూపించాలి .మంచినీరు ఎక్కువగా తాగాలి .కాఫీ టీలు తగ్గించి మజ్జిగ పళ్ళ రసాలు బలమైన ఆహారం ఇవ్వాలి .పండ్లు కూరగాయలు ప్రోటీన్లు సంపూర్ణ ధాన్యాలతో కూడిన సమతుల ఆహారం మీ శరీరాన్ని బలంగా ఉంచుతుంది . శరీరం ఆరోగ్యంగా ఉన్నప్పుడే మెదడు కూడా ఆరోగ్యంగా పనిచేస్తుంది .పరీక్షల సమయంలో జంక్ ఫుడ్ మిఠాయిలు తీసుకోవడం వలన మీ మేధస్సు చురుకుదనం కొంత మేరకు తగ్గే అవకాశం ఉందని అన్నారు .వ్యాయామం శారీరక చురుకుదనం చాలా అవసరం రోజుకి 20 నుండి 30 నిమిషాలు నడక యోగ వలన రక్త ప్రసరణ మెరుగుపడుతుంది .వ్యాయామం వలన మీలో ఎండార్ఫి న్ హార్మోన్ విడుదలై మీరు ఆనందంగా చక్కగా చదువుతారు .శ్వాస మీద ధ్యాస ఉంచడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుందని మెదడుకు ఆక్సిజన్ సరఫరా విసర్జన ధర్మం పెరుగుతుంది .ఇది మీలో పరీక్షల పట్ల భయాన్ని తగ్గించి ఏకాగ్రత పెంచుతుంది.విసర్జన ధర్మం :మంచి జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి చాలా ముఖ్యం మన శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం చాలా ముఖ్యం.పండ్లు కూరగాయలు ఫైబర్ లాంటి పదార్థాలు తీసుకోవడం వలన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా శక్తివంతంగా తయారవుతుందని ఆరోగ్యానికి ఆరు సూత్రాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## పొన్కల్‌కు రెగ్యులర్ ఇఒను నియమించాలి

ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలం పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని 11వ వార్డు సభ్యుడు ముడుగు ప్రవీణ్ కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఇంచార్జ్ పాలన కొనసాగుతుండటంతో అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు పది వేల జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని అనుభవం ఉన్న రెగ్యులర్ ఈఓను త్వరితగతిన నియమించాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. రెగ్యులర్ అధికారి ఉంటేనే గ్రామ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు

## సబ్సిడీపై తైవాన్ స్ప్రేయర్ల పంపిణీ



ప్రజాపక్షం/పెంచికలపేట్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం రైతులకు సబ్సిడీపై మంజూరైన 10 తైవాన్ స్ప్రేయర్లను అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ పాల్గొని రైతులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సబ్సిడీపై యంత్ర పరికరాలు కావాల్సిన వారు వ్యవసాయ విస్తరణాధికారి లేదా మండల వ్యవసాయాధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సాగులో సందేహాలు ఉన్నా, యంత్ర పరికరాలు అవసరమైనా వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకోవాలని తెలిపారు. రైతుల కోసం అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి వంశీ పాల్గొన్నారు.

### ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



ప్రజాపక్షం/జన్నారం : పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఎబివిపి రాష్ట్ర నాయకుడు పందిరి మనీష్ సూచించారు. జన్నారం మండల కేంద్రంలో గురువారం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను ఎదుర్కొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించగలరని ఆయన భరోసా ఇచ్చారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు గుర్రపు రిశ్వంత్, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయానికి మిషన్ భగీరథ నీరు



ప్రజాపక్షం/రెబ్బెన : రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నీటి సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ పరకాల సాగర్ గౌడ్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయం గమనించి 130 మీటర్ల మేర పైపు లైన్ వేసి మిషన్ భగీరథ నీటిని అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. గ్రామస్తులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నారాయణపూర్ నుండి కొమురవెల్లి ప్రధాన రహదారి మధ్యలో ఉన్న ఒర్రకు కల్వర్టు నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొమురవెల్లి నుండి రేచీని వెళ్లే రహదారిపై ఉన్న గుంతలను త్వరితగతిన పూడ్చివేస్తామని వెల్లడించారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజాపక్షం/కౌటాల : డిజిటల్ లావాదేవీల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయ అధికారి ప్రశాంత్ బాలచంద్ర పాట్కీ సూచించారు. ఆర్బిఐ డిజిటల్ చెల్లింపుల అవగాహన వారోత్సవాల్లో భాగంగా కౌటాల రైతు వేదికలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటిపి, యుపిఐ పిన్‌లను ఎవరికీ చెప్పకూడదని, ఒకవేళ సైబర్ మోసం జరిగితే గంటలోపు 1930 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. అనంతరం వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పించి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి జీవన జ్యోతి పథకం కింద బసర్కర్ ముక్తాబాయికి రూ.2 లక్షలు, పిడుగు పాటుతో మృతి చెందిన తలోడి గ్రామానికి చెందిన చాప్లే ఎంమాజీ కుటుంబానికి ఎస్బిఐ జనరల్ బీమా తరఫున రూ.20 లక్షల క్లెయిమ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ రీజినల్ చీఫ్ మేనేజర్ రవి కిషోర్, ఎఫ్ఐ మేనేజర్ సంధ్యా, రమేష్ పాల్గొన్నారు.

# 22వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 22వ వార్డులో గురువారం ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది రోడ్లను శుభ్రపరచడంతో పాటు కాలువల్లోని చెత్తను తొలగించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వసీమ్ అహ్మద్, వార్డు అధికారి డోంగ్రి రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రణిల్ కుమార్, టిఎంసి ఉష, సిఒ రేణుక పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించని హోటళ్లకు నోటీసులు



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : పట్టణంలో పరిశుభ్రత పాటించని హోటల్ యజమానులకు నోటీసులు జారీ చేసినట్లు మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ప్రణిల్ కుమార్ తెలిపారు. గురువారం కాగజ్ నగర్ పట్టణంలోని పలు హోటళ్లలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యాచరణలో భాగంగా మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నిల్వ విధానం, వ్యర్థాల నిర్వహణను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని హోటల్ యజమానులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం



ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని మెండోరా గ్రామంలో గురువారం గ్రామపంచాయతీలో సర్పంచ్ కుంట లక్ష్మీ రమేష్ దుకాణదారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి వార్డులో పరిశుభ్రతగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ఆరోగ్యానికి, జంతువులకు తీవ్రమైన హానీ కలిగిస్తుందన్నారు. ఏప్రిల్ 5 నుంచి గ్రామంలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిలిపివేయాలని తీర్మానించారు. ఈ తీర్మానానికి దుకాణ యజమానులందరూ మద్దతు తెలిపారన్నారు. పర్యావరణ హితమైన సంచులను వాడాలని సూచించారు. భావితరాలకు ఉన్నత భవిష్యత్తు ఇచ్చేందుకు ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడం అందరి బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెప్పాల సత్యనారాయణ, బాజిరెడ్డి అభిలాష డాక్టర్ సంతోష్, బాలరాజు, రాము, సత్యం పాల్గొన్నారు.

## రూ.6.27 కోట్ల ధాన్యం దుర్వినియోగం

### రైస్ మిల్లు యజమాని అరెస్ట్

ప్రజాపక్షం/కౌటాల : ప్రభుత్వ ధాన్యం దుర్వినియోగం చేసిన కేసులో కౌటాల మండలంలోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు యజమాని వొజ్జల వెంకటేశ్వర్ (58)ను పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ తో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం చేసుకొని 2022–23, 2023–24 రబీ సీజన్లకు సంబంధించిన వడ్లను సేకరించాడు. అయితే సుమారు 1353.700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసినప్పటికీ ప్రభుత్వానికి బియ్యం అప్పగించలేదు. వడ్డీతో కలిపి మొత్తం 1693 మెట్రిక్ టన్నుల వడ్లు అంటే దాదాపు రూ.6.27 కోట్ల విలువైన ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినట్లు విచారణలో తేలింది. నిందితుడు సదరు బియ్యాన్ని కరీంనగర్ ప్రాంతంలోని మద్యం తయారీ కేంద్రాలు, ఫీడ్ కంపెనీలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. సివిల్ సప్లైస్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో మరింత విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్



ప్రజాపక్షం/జన్నారం : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు. జన్నారం మండలం చింతగూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీ భవనం అందుబాటులోకి రావడంతో ప్రజలకు పాలన మరింత చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుతారి సుమలత, వినయ్ కుమార్, కార్యదర్శి కళ్లెం రాజన్న, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



ప్రజాపక్షం/జన్నారం : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. గ్రామాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్త్రీరోగ నిపుణులు అలివేణి, కంటి వైద్యులు శిల్ప, ఎముకల నిపుణులు ప్రవీణ్ విద్యాసాగర్, సాధారణ వైద్యులు సాయిపవన్, పిల్లల వైద్యులు స్వాతి పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు చిన్నపాటి జబ్బులకు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ఇలాంటి ఉచిత వైద్య సేవలను మరింతగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

మైనర్ బాలికతో కిచెన్‌లో పనులు చేయిస్తుండటంతో ఆగ్రహం

కళాశాల ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసు

బాలికను పాఠశాలలో చేర్పించాలని అధికారులకు ఆదేశం



ప్రజాపక్షం/నిజామాబాద్ : జిల్లా కేంద్రంలోని నాగారంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాళ్లను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినుల కోసం వండిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేందుకు ఆస్కారముంటుందన్నారు. కాగా కిచెన్‌లో మైనర్ బాలిక (16) పనులు చేస్తుండటాన్ని గమనించి కలెక్టర్, ఆమె గురించి వాకబు చేశారు. తన పెద్దమ్మతో కలిసి గత కొన్ని రోజులుగా కిచెన్‌లో వంట పనులలో సాయం చేస్తున్నానని సదరు బాలిక కలెక్టర్‌కు తెలిపారు. దీంతో కలెక్టర్ కళాశాల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే వయస్సు కలిగిన మైనర్ బాలికతో ప్రభుత్వ విద్యా సంస్థలో ఎలా పనులు చేయిస్తున్నారని నిలదీశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రిన్సిపాల్ సయ్యదా జైనబ్‌కు షోకాజ్ మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. చక్కగా చదువుకోవాలని ప్రభుత్వపరంగా అన్ని వసతులు కల్పిస్తామని బాలికకు కలెక్టర్ భరోసా కల్పించారు. బాలికను సమీపంలోని పాఠశాలలో చేర్పించి ఉచిత విద్యా వసతి అమలయ్యేలా చూడాలని సీడీపీఓ, ఎంఈఓలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిగ్రీ విద్యార్థినులకు కొద్దిసేపు వివిధ అంశాలపై బోధన చేశారు. చక్కగా చదువుకున్న ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ దశలో చదువును ఆపకూడదని మార్గనిర్దేశం చేశారు.

## జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవంలో మౌఖిక పరీక్ష పూర్తి

ప్రజాపక్షం/నిజామాబాద్ : నగరంలోని స్థానిక జెఎన్‌వి పాఠశాల డైట్ నాగారంలో జిల్లాస్థాయి ప్రేరణ ఉత్సవం మౌఖిక పరీక్ష నిర్వహించారు. ఈ మౌఖిక పరీక్షలు జిల్లాలోని వివిధ యాజమాన్య పాఠశాలల నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి హెరిటేజ్ కమ్యూనికేషన్ స్కిల్స్ నాయకత్వ లక్షణాలు పర్యావరణ సస్టైనబిలిటీ డెవలప్‌మెంట్ మొదలగు అంశాలలో న్యాయ నిర్ణేతలు పరిశీలించి వీటికి సంబంధించిన మూల్యాంకన వివరాలు ప్రేరణ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎంపిక చేశామని డీఈఓ అశోక్ తెలిపారు. కార్యక్రమంలో జెఎన్‌వి పాఠశాల నిజాంసాగర్ ప్రిన్సిపాల్ రాంబాబు, కోఆర్డినేటర్ ప్రవీన్, జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, జోజిబాబు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చలివేంద్రం ఏర్పాటు




ప్రజాపక్షం/నందిపేట్ : నందిపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డాక్టర్ స్వాతి, డాక్టర్ నాయనాలు రోగుల సౌకర్యార్థం చలి వేంద్రంను ప్రారంభించారు. రోగులు కూర్చోవడానికి బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి గ్రిస్మ ట్రస్ట్ ఆధ్యక్షులు పప్పు లత, దేవన్న, సాయిలు, భాస్కర్, హాస్టల్ వార్డెన్, నరేష్, రాము సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ హిందూ ధర్మపరిరక్షణ కోసం సంసిద్ధులవ్వాలి

ఎమ్మెల్యే ధన్‌పాల్



ప్రజాపక్షం/నిజామాబాద్ : రాజకీయ పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సంసిద్ధులవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. హిందూ ధర్మం కాపాడటం కోసం హిందూ సైన్యమంతా ఏకమై మన సనాతన హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ప్రతిఒక్క హిందువుపై ఉందన్నారు. గురువారం నగరంలోని వినాయకనగర్‌లోని హనుమాన్ జంక్షన్‌లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి దీక్షా స్వాములకు భోజనం వడ్డించి మాట్లాడారు. హిందువులు వారి వారి ఇష్టానుసారంగా వివిధ పార్టీలలో ఉన్నప్పటికీ వారి అంతిమ లక్ష్యం మాత్రం హిందూ ధర్మాన్నా కాపాడాల్సిందేనన్నారు. ఒకప్పుడు వినాయక్‌నగర్‌లో ప్రత్యేకంగా ఏర్పడిన ఈ హనుమాన్ ఆలయంతో ఈ ప్రాంతం హనుమాన్ జంక్షన్‌గా పిలువబడుతుందన్నారు. అది ఈ ఆలయానికి ఉన్న గొప్పతనమన్నారు. ఈ ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడి ప్రాంత వాసులు ముందుకొచ్చి ఒక్కొక్కరి వద్ద చందాలు జమ చేసి 54 ఫీట్ల భారీ హనుమాన్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని, ఇందూరుకే గర్వకారణమని కొనియాడారు. నిజామాబాద్‌లోని ప్రముఖ ఆలయాలలో ఈ ఆలయం కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. అఖిల భారత హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ మంగళ శాసనములతో హనుమాన్ దీక్ష స్వాములకు ప్రతి నిత్యం బిక్ష (అన్నదాన ప్రసాదం) చేయబడుతుందన్నారు. తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులకు ఎమ్మెల్యే తన స్వహస్తలతో భోజనాన్ని వడ్డించారు. ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్న కులచారి సంతోష్ దంపతులను పెళ్లి రోజు సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ఆశీర్వదించారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, లక్ష్ యాదవ్, కులచారి సంతోష్, డాక్టర్ రవీందర్, ఆంజనేయ స్వాములు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన ఎంఇఒ

ప్రజాపక్షం/బాల్కొండ : 14 నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షల కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ బట్టు రాజేశ్వర్ గురువారం తెలిపారు. మండలంలోని నాలుగు జడ్పీహెచ్ఎస్‌లు, ఒక ఆదర్శ పాఠశాల, ఒక కస్తూర్బా పాఠశాల, మైనార్టీ గురుకులం, మహాత్మాజ్యోతిబా పూలే గురుకులం అనగా ప్రభుత్వపాఠశాలల నుండి 348 విద్యార్థులు హాజరవుతుండగా ఐదు ప్రైవేట్ పాఠశాలల నుండి 183 మొత్తం 531 వివిధ పాఠశాలల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్ డిపార్ట్‌మెంటల్ అధికారులను, ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాయనున్నారని జడ్పీహెచ్ఎస్ బాల్కొండ, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాల్కొండ, జడ్పీహెచ్ఎస్ కిసాన్‌నగర్ పరీక్ష కేంద్రంలో హాజరవుతున్నారని మండల పరిధిలోని విద్యార్థులకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని పరీక్షల సందర్భంగా తాగునీరు, ప్రథమ చికిత్స అందుబాటులో ఉంచటం జరుగుతుందన్నారు.

## పంచగుడి గ్రామ అభివృద్ధికి పెద్దపీట

ప్రజాపక్షం/లోకేశ్వరం : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.గ్రామస్తుల చిరకాల కోరికైన నూతన ఆలయ నిర్మాణం,మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడ్డాయి.మంగళవారం గ్రామస్తుల విన్నపం మేరకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సానుకూలంగా స్పందించి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రపోజల్ లెటర్లను అందజేశారు.

**బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి ముందడుగు ..**

పంచగుడి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ బ్రహ్మంగారి గుడి కొరకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రపోజల్ ఇవ్వడం జరిగింది.ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**రూ.75 లక్షలతో సిసి రోడ్ల మంజూరు..**

ఆలయంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారుల సమస్యను తీర్చేందుకు ఎమ్మెల్యే చొరవ చూపారు.సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్ల,నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.దీనికి సంబంధించిన అధికారిక ప్రపోజల్ పత్రాన్ని ఎమ్మెల్యే గ్రామస్తులకు స్వయంగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్,గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోతలగాంలో అభివృద్ధి పనుల జాతర



మహిళా భవనం, పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన

ప్రజాపక్షం/బైంసా : బైంసా మండలంలోని కోతలగాం గ్రామంలో గురువారం అభివృద్ధి పనుల సందడి నెలకొంది. గ్రామంలోని మహిళా స్వయం సహాయక సంఘాల చిరకాల వాంఛ అయిన మహిళా సమైక్య సంఘ భవన నిర్మాణానికి,అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్ సట్ల భూమేష్,ఐకెపి ఏపీఎం రమేష్‌లు కలిసి ఘనంగా భూమి పూజ నిర్వహించారు.

**మహిళా సంక్షేమానికి పెద్దపీట..**

ఈ సందర్భంగా సర్పంచ్ సట్ల భూమేష్ మాట్లాడుతూ,గత అనేక సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల మహిళలు సొంత భవనం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యను ప్రజాప్రతినిధులు,అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి భవన నిర్మాణానికి రూ.10 లక్షల,వర్క్ షెడ్ కొరకు మరో రూ.10లక్షలు(మొత్తం రూ.20లక్షలు) కేటాయించిందని వివరించారు.ఈ భవనాల ద్వారా మహిళలు ఆర్థికంగా,సామాజికంగా ఎదిగి అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

**పాఠశాల రక్షణే ధ్యేయం..**

విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిషత్ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.20.50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ తెలిపారు.గోడ నిర్మాణం పూర్తి కావడంతో విద్యార్థిని విద్యార్థులకు పూర్తి రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని,విద్యారంగం ,మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం రమేష్,సీసీ రమేష్,ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు.వీరితో పాటు ఉప సర్పంచ్ గజేందర్, స్కూల్ చైర్మన్ (ఐకెపి మాజీ మండల అధ్యక్షురాలు)సట్ల దేవిక, ఐకెపి అధ్యక్షురాలు లక్ష్మి ,మాజీత సర్పంచ్ భోజన్న, వార్డు సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ లక్ష్మ ణ్, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులకు న్యాయం జరగకపోతే నిరసన ఉధృతం చేస్తాం



ప్రజాపక్షం/నిజామాబాద్ : దళితుల భూములు లాక్కోవాలని అగ్రడిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు బంగారు సాయిలు, పాశంకుమార డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద నిరసన చేపట్టి మాట్లాడారు. ఇందల్వాయి మండలం గన్నారం గ్రామ శివారులో గత 40 ఏళ్ల క్రితం 856/9 లో అసైన్డ్ భూమి దళితులకు పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. బతుకుదెరువు కోసం ఈ భూమిని సాగు చేసుకుంటున్నారని బోరు, కంచె వేసుకున్నారన్నారు. అగ్ర కులాల వారు పోలీసులకు ఫిర్యాదు చేయటంతో బుధవారం దళితులను కొట్టి పోలీస్‌స్టేషన్‌కు తరలించామన్నారు. తెలంగాణ ఐక్యవేదిక కన్వీనర్ బంగారు సాయిలు, రాష్ట్ర నాయకులు పాశంకుమార్, కిష్టయ్య సంఘటన స్థలానికి చేరుకుని దళితులకు అండగా నిలిచామని ఎస్పై, సిఐలతో మాట్లాడి వారిని మందలించామన్నారు. ఈ ధర్నాలో మహేష్, రవి, గంగానర్సయ్య, మహిళలు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల ఏర్పాటు ముమ్మరం

ప్రజాపక్షం/నందిపేట్ : నందిపేట్ మండలంలో ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చే స్తున్నట్లు మండల విద్యాధికారి గంగాధర్ తె లిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 230, ఉర్దూ మీడియంలో 106, అయిలాపూర్‌లో 133, బాద్గుణ 44, ఖుదావన్‌పూర్ 58, వెల్మల్ పాఠశాలలో 65 మొత్తం 536 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు.

## పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ప్రజాపక్షం/నందిపేట్ : నందిపేట్‌లోని అ న్ని వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు సాయి గ్రిస్మ ట్రస్ట్ వారు పరీక్ష పాడ్లు, పెన్నులు, పెన్సిళ్ళు పంచిపెట్టా రు. పరీక్షలు భయపడకుండా శ్రద్ధతో రాయాలని ఆకాంక్షించారు.

# పంచగుడి గ్రామ అభివృద్ధికి పెద్దపీట..

## బ్రహ్మంగారి గుడి, సిసి రోడ్లకు ప్రతిపాదనలు

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.గ్రామస్తుల చిరకాల కోరికైన నూతన ఆలయ నిర్మాణం,మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడ్డాయి.మంగళవారం గ్రామస్తుల విన్నపం మేరకు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సానుకూలంగా స్పందించి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రపోజల్ లెటర్లను అందజేశారు.

**బ్రహ్మంగారి ఆలయ నిర్మాణానికి ముందడుగు ..**

పంచగుడి గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ బ్రహ్మంగారి గుడి కొరకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రపోజల్ ఇవ్వడం జరిగింది.ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా ఈ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

**రూ.75 లక్షలతో సిసి రోడ్ల మంజూరు..**

ఆలయంతో పాటు గ్రామంలోని అంతర్గత రహదారుల సమస్యను తీర్చేందుకు ఎమ్మెల్యే చొరవ చూపారు.సుమారు 75 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్ల,నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు.దీనికి సంబంధించిన అధికారిక ప్రపోజల్ పత్రాన్ని ఎమ్మెల్యే గ్రమస్తులకు స్వయంగా అందజేశారు.ఈ నిధులతో త్వరలోనే పనులు ప్రారంభించి.గ్రామస్తులకు రవాణా ఇబ్బందులు కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్,గ్రామ ప్రముఖులు,పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి : కలెక్టర్

## నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు. ఇక్కడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ కళాశాల సందర్శన..**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా.బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు.పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాలపై అధ్యాపకులు, విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు. సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాద క్షతగాత్రులను ఎస్‌పి పరామర్శ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :**నిర్మల్ జిల్లా కొండాపూర్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గాయపడి,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,గురువారం పరామర్శించారు.బాధితుఈల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆమె,వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం సోంపల్లి గ్రామం నుండి ఆర్మూర్‌లో జరగనున్న వివాహ వేకుకకు 21 మంది ప్రయాణికులతో వెళ్తున్న బొలెరో మ్యాక్స్ ఐచర్ వాహనం,కొండాపూర్ సమీపంలో ప్రమాదానికి గురైంది.ఒక్కసారిగా వాహనం టైర్ పగిలిపోవడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయి వాహనం అదుపు తప్పిపల్టీ కొట్టింది.ఈ ప్రమాదంలో వాహనంలోని 21 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

**సకాలంలో స్పందన-ఇద్దరి మృతి..**

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు,పోలీసులు సమన్వయంతో స్పందించి అంబులెన్స్ ద్వారా క్షతగాత్రులను నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే దురదృష్టవశాత్తూ ఈ ఘటనలో లక్ష్మ ణ్(60),తులసి దాస్(38),తీవ్ర గాయాలతో మృతి చెందారు.మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం అదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.మిగిలిన వారు ప్రస్తుతం నిర్మల్ ఆసుపత్రిలో చికిత్స పొందతున్నారు.

**బాధిత కుటుంబాలకు భరోసా..**

ఆసుపత్రికి చేరుకున్న ఎస్పీ డా.జి.జానకి షర్మిల బాధితులకు,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కిష్ట సమయంలో పోలీసులు అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.అత్యవసర వైద్య సేవల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.పోలీసు అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగస్వామ్యులు కావాలి

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక*లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు ఏప్రిల్ 2వ తేదీన మొదటి దశలో భాగంగా గ్రామ సభలు నిర్వహిస్తారని, రెండో దశలో ఏప్రిల్ 16వ తేదీన మండల స్థాయిలో కార్యక్రమాలు, మూడో దశలో మే 2వ తేదీన నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాలు, నాలుగు దశలో మే 22వ తేదీన జిల్లా స్థాయిలో విస్తృత కార్యక్రమాలు, ఐదో దశలో జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించనున్నారని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు కావలసిన వసతులు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్య పనులు, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు. ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని, సెగ్రిగేషన్ షెడ్లు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాల్లో వేగం పెంచాలని, జూన్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. తమ పరిధిలోని విద్యాలయాలు, హాస్టల్ లలో పారిశుధ్య పనులు చేయించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతుందా అని పరిశీలించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషకాహారం లోపం ఉన్న పిల్లలను గుర్తించాలని, వారికి సంక్షేమ శాఖ ద్వారా పోషకాహారం అందేలా చూడాలని సూచించారు. రైతులు ఒకే పంటను సాగు చేయకుండా చూడాలని, ఇతర వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యాన్ని కొనసాగించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు తమ పదవి కాలంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని సూచించారు. గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని, వాహనం ఎక్కినప్పటి నుంచి కింద దిగే వరకూ సెల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను మొదటి గంటలో ఆసుపత్రికి తీసుకు వెళ్లి వైద్య సహాయం అందించే వారికి ప్రభుత్వం రహవీర్ కింద రూ. 25 వేల సహాయాన్ని అందిస్తుందని, రోడ్డు ప్రమాద బాదితులను ఆసుపత్రిలో రూ.1 లక్ష 50 వేల వైద్యం పొందే సదుపాయం ఉందని వెల్లడించారు.

# మహిళలు సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలి..



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :**ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ కు సంబంధించిన మూడో రోజు సందర్భంగా మహిళా రైతులతో వాసన్ ఎన్జీవో వారు ఇంట్రాక్ట్ కావడం జరిగింది.ఆరోగ్యం,పశుపోషణ,పంటలు పండించడం,చేపల పెంపకం,కోళ్ల పెంపకం,జీవనోపాదులు పెంపొందించుకోవడం,అంతర పంటలు వేయడం,పండ్ల తోటల పెంపకం తక్కువ భూమిలో ఎక్కువ లాభాలు ఎలా గడించాలని విషయాలను చర్చించడం జరిగింది.అదేవిధంగా మహిళలు వ్యాపారాల వైపు వెళ్లాలని లాభాలు గడించాలని చర్చించడం జరిగింది.సుస్థిర వ్యవసాయం,సుస్థిర వ్యాపారం,స్థిరమైన ఆదాయం,వనరుల ఉపయోగం మొదలగు విషయాలపై చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫామ్ చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫామ్ డిపిఎం శోభారాణి,ఎపిఎం బోసు,వాసన్ ఎన్జీవో సాయి లీల,సుస్మిత,నరసింహులు,రాములు,సీసీలు పోశెట్టి, ముత్యం,మండల సమైక్య అధ్యక్షురాలు ముసుకు సునీత, వివిధ,గ్రామాల రైతులు మహిళలు,వివోఏలు పాల్గొనడం జరిగింది.

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధానార్చకు లుగా పనిచేయుచున్న అయిదుగురు ఉద్యోగులకు, అసిస్టెంట్ కమీషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ, ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.అసిస్టెంట్ కమీషనర్ స్కేలు పొందిన అర్చకులు పారువెల్లి భాను ఉప ప్రధాన అర్చక, కేశన్నగారి శ్రీకాంత్ ఉప ప్రధాన అర్చక, చంద్రగిరి శరత్,ఉప ప్రధాన అర్చక నమిలికొండ రాజేశ్వర శర్మ,ఉప ప్రధాన అర్చక, కటుకూరి వెంకటయ్య ఉప ప్రధాన అర్చకులుగా పదోన్నతి పొందారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ ఈశ్వర్ గారి సురేష్ ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగించిన పోలీసులు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**జనవరి 27న యశ్వాడ బాల సరస్వతి అనే వ్యక్తి వన్‌ప్లస్ ఫోన్‌ను బొమ్మకల్ గ్రామంలో పోగొట్టుకుని రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఆ ఫోన్ మహారాష్ట్రలో ఉందని కనుక్కొని ఇన్స్‌పెక్టర్ నిరంజన్‌రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ అట్టి ఫోన్‌ను రికవరీ చేసినట్లు తెలిపారు. గురువారం రూరల్ ఇన్స్‌పెక్టర్ నిరంజన్ రెడ్డి అట్టి ఫోన్‌ను సంబంధిత యజమాని బాల సరస్వతికి అప్పగించారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న పద్మ అనే మహిళకు అత్యవసర చికిత్స కోసం ఓ పాజిటివ్ రక్తం అవసరం ఏర్పడింది. దీంతో పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాత కోసం ప్రయత్నించగా రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గజంగి సుదర్శన్‌ను సంప్రదించారు.ఈ విషయాన్ని సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత గుడ్ల శ్రావణ్ కుమార్‌కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి బాధితురాలికి సహాయం చేశారు.సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో శ్రావణ్ కుమార్ రక్తదానం చేస్తూ ఇతరులను కూడా ప్రోత్సహిస్తూ "బ్లడ్ డోనర్స్ మెట్‌పల్లి" అనే వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి, అందులోని సభ్యుల సహకారంతో ఇప్పటివరకు వందలాది మందికి రక్తం అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన గుడ్ల శ్రావణ్ కుమార్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, తిరుమల నర్సింగ్ హోమ్ డాక్టర్ ఆనంద్ బాబు, మెట్‌పల్లి మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు గజంగి సుదర్శన్, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, సుతారి లింగారెడ్డి, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## పెద్దగోపులారం.. జెడ్‌పిహెచ్‌ఎస్ సమావేశం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మునిపల్లి మండలం పెద్దగోపులారం గ్రామంలో జడ్‌పి హెచ్ ఎస్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ వెంకటేశం ,ఎఎంసి చైర్మన్ సుధాకర్‌ను సన్మానించారు. ఈ సమావేశంలో తాజీ మాజీ ఎంపిటీసీ పాండు ,గోపులారం, సర్పంచ్, మల్లేశం ,పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింత చెట్టుపై నుండి పడి వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** చింతకాయలు కోయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చింత చెట్టు పై నుండి క్రింద జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన అల్లాదుర్గంలో చోటుచేసుకుంది. పోలీసుల, కుటుంబీకుల కథనం ప్రకారం కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని ఇస్లాంపుర గ్రామానికి చెందిన దాసరి రాజనాల హరికృష్ణ ( 27) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన అనిల్ రెడ్డి మామిడి తోటలో చింత చెట్టు కాయలు కౌలుకు తీసుకొని తెంపడానికి తన భార్య ప్రవలితో వచ్చినట్లు కుటుంబీకులు తెలిపారు. మామిడి తోటలో చింతకాయలు తెంపడానికి చెట్టు ఎక్కగా కాయలు రాలుస్తున్న క్రమంలో అకస్మాత్తుగా పట్టు తప్పి కాలుజారి కింద పడ్డాడు. దీంతో మృతుని తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం పెద్ద శంకరంపేట లోని సంగమేశ్వర ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ వివరించారు.

## విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

### సిఐ జాన్ రెడ్డి

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పదవ తరగతి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణం లోని నలంద పాఠశాలలో, మండల పరిధి లోని కాగజ్ మద్దూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి పరీక్షలు రాయాలని సూచించారు. అదే విధంగా డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రత లాపట్ల తీసుకోవలసిన జాగ్రత్తల కోసం విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా బిడ్డలకు రక్షణ కవచం

### ఎమ్మెల్యే సునీతా రెడ్డి
### ప్రభుత్వ ఆసుపత్రిలో
### హెచ్‌పివి టీకా ప్రారంభోత్సవం




**ప్రజాపక్షం/నర్సాపూర్ :** హెచ్‌పివి వ్యాక్సిన్ భవిష్యత్తులో ఆడపిల్లలకు రక్షణ కవచము లాంటిదని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. గురువారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే సునీత రెడ్డి, హెచ్ పీవీ వ్యాక్సిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రారంభించడం సంతోషించ దగ్గర విషయం అన్నారు. భవిష్యత్తులోఆడపిల్లల కు గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గర్భాశయ క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇప్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ పి వి వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఆడబిడ్డలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి తో పాటు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పావని, డాక్టర్ రాజేష్, ఆసుపత్రి సిబ్బంది, పి హెచ్ సి డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లగా ఉందని అవమానం... గురుకులంలో వివాదం

### విద్యార్థిని, తల్లిదండ్రులపై
### ఎఎన్ఎం అవమానకర వ్యాఖ్యలు
### జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు



**ప్రజాపక్షం/మెదక్ :** విద్యాబుద్ధులు నేర్పించి సమాజంపై అవగాహన కల్పించాల్సిన టీచర్లు, గురుకులాల్లో పనిచేసే సిబ్బంది విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి. కేవలం పాఠాలకు పరిమితం కాకుండా మంచి విలువలు, సమానత్వం, బాధ్యత భావం నేర్పించే స్థాయిని మరిచి...దిగజారే స్థాయి పనులు చేయడం ఇందుకు నిదర్శనం. మెదక్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఓ విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులను నల్లగా ఉన్నారనే కారణంతో గురుకులంలో పనిచేస్తున్న ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది అవమానకరంగా మాట్లాడిన ఘటన మెదక జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. విద్యార్థిని, తల్లిదండ్రులు చెప్పిన వివరాల ప్రకారం కొల్చారం మండలం నాయిని జలాల్‌పూర్ కు చెందిన మనస్విని అనే విద్యార్థిని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. కడుపునొప్పితో ఆసుపత్రికి 20వ తేదీన వెల్లగా స్వల్ప కిడ్నీ సమస్య ఉందని వైదులు వారి సూచన మేరకు మందులు రాసి పంపించారు. అనంతరం స్కూల్ కు వెళ్లినప్పటికీ, పూర్తిగా కోలుకున్న తర్వాతే రావాలని పాఠశాల సిబ్బంది చెప్పినట్లు తల్లి దండ్రులు తెలిపారు. కానీ కిడ్నీ సమస్య పూర్తిగా తగ్గాకే రావాలని చెప్పారు. దీనితో విద్యార్థిని స్కూల్ లో చేర్పించి వెళ్లిపోగా మళ్ళీ అస్వస్థకి గురి కావడంతో తల్లిదండ్రులు వచ్చారు. అదే గురుకులంలో పని చెస్తున్న ఏఎన్ఎం ను విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిపై అడగగా పొంతన లేని సమాధానం చెప్పినట్లు తల్లిదండ్రులు చెప్పారు. "జంగిల్ నుంచి వచ్చిన వారిని ఎందుకు చేర్చుకుంటారు... నల్ల ముఖాలకు చదువేందుకు ... టీసీ ఇచ్చి పంపండి" ఇంకా మూడు సంవత్సరాలు మా దగ్గర చదువుకోవాలి... నీ సంగతీ చూస్తాం అంటూ ఏఎన్ఎం అవమానకరంగా వ్యాఖ్యలు చేసినట్లు వారు ఆరోపిస్తున్నారు. నల్లగా ఉన్నందుకే ఇలా మాట్లాడారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ విషయం పై పాఠశాల ప్రిన్సిపాల్ తారా సింగ్ ను "ప్రజాపక్షం" వివరణ కోరగా, ఘటన పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# వంట గ్యాస్ ఎక్కువ ధరకు అమ్మితే ఆందోళన చేస్తాం

### గ్యాస్ కార్యాలయం ముందు
### బిఆర్ఎస్ నిరసన



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో వంట గ్యాస్‌ను బ్లాక్ చేసి ఎక్కువ ధరకు అమ్మితే గ్యాస్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం గ్యాస్ ఆఫీస్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ ఆధికార ప్రతినిధి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధంను సాకుగా చూసి గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్లోకి తరలించి కష్టమర్లకు ఇవ్వకుండా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం డీలర్లను అప్రమత్తం చేయాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా పట్టణంలోని గ్యాస్ బుక్ చేస్తే బుక్ కాకుండా సర్వర్ సమస్యలు వస్తున్నాయని వాటిని డీలర్ పరిష్కారించాలని కోరారు. ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెప్పినా కూడా డీలర్లు మాత్రం మా వద్ద ఏమీ లేదని పై నుండి సర్వర్ సమస్య ఉందని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే గ్యాస్‌ను యథావిధిగా చేయకుంటే ఆందోళన చెస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**ప్రజాపక్షం/మెదక్ :** ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. మెదక్ జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. బాలికలందరికీ ప్రజా పాలనప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీరామ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహం సఖీ కేంద్రం ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర సూచనతో గురువారం సంగారెడ్డి జిల్లాలోని శిశు గృహం సఖీ కేంద్రంలో న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశు గృహంలో ఉన్న పిల్లల పట్ల అధికారులు , సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి వారి రక్షణ సంక్షేమంపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు క్రమ శిక్షణతో ఉండేలా మార్గనిర్దేశం చేయడంతో పాటు వారి ఆరోగ్యం , విద్య, సాధారణ బాగోగులను పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే శిశు గృహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సఖి కేంద్రాన్ని సందర్శించి బాధిత మహిళల సమస్యలను సున్నితంగా పరిగణించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. న్యాయ సంబంధిత సమస్యలు ఎదుర్కొనే వారికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. ఎవరికైనా న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యాలయంల సంగారెడ్డిలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్లాస్టిక్ వాడితే.. రూ.వెయ్యి జరిమానా..



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిజాంపేట మండలం రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్ అధ్యక్షతన కిరాణా షాపు లు, హోటల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యజమానులకు కీలక సూచనలు ఇచ్చారు. గ్రామంలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని తీర్మానించడం జరిగిందన్నారు. దీనికి ప్రజలు సహకరించాలన్నారు. తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కాలం చెల్లిన వస్తువులు అమ్మితే వెయ్యి, ప్లాస్టిక్ కవర్ వాడితే వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తీర్మానించడం జరిగిందన్నారు. కార్యదర్శి చంద్రహాస్, ఉప సర్పంచ్ అని ల్, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

## డ్రగ్స్ వాడకం వల్ల అనర్థాలు

### ఎస్ఐ శంకర్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** మత్తు పానీయాలు తీసుకోవడం వల్ల ఎన్నో అనర్థాలు, ప్రాణాలకు ముప్పు ఉంటుందని ఎస్ఐ శంకర్ అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో గురువారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యం చెడిపోవడమే కాకుండా ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. యువత మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు కలిగి ఉండి పోషకాహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని, తెలిపారు.. ఆరోగ్యం ఉంటే మానసికంగా ,భౌతికంగా దృఢంగా ఉండవచ్చు అన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలితే వారి జీవితాలు బాగుపడతాయని తెలిపారు. డ్రగ్స్ కు యువత బానిసలు కారాదని మంచి నడవడితో నడుచుకున్నప్పుడే వారి జీవితాలు ,కుటుంబాలు బాగుంటాయని, మంచి నడవడికతో నడుచుకున్నట్లయితే మంచి జీవితాన్ని గడప వచ్చు అని పేర్కొన్నారు. గ్రామాల్లో యువత డ్రగ్స్ కు బానిస కారాదని, యువత విద్య పట్ల దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, బేతయ్య, కార్యదర్శి అనిత, తదితరులు ఉన్నారు.